శనివారం 21 సెప్టెంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను


RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జ్‌లతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






శ్రీవారి లడ్డు వివాదంపై ఏపీ సీఎం ఉన్నతస్థాయి సమీక్ష.. టీటీడీ ఈవోకు కీలక ఆదేశాలు 2లో



పేజర్ పేలుళ్లలో 879 మంది మృతి.. రహస్య నివేదిక వెలుగులోకి... 3లో



ఆయుధాలు వీడండి.. లేదంటే.. నక్సల్స్‌కు అమిత్ షా వార్నింగ్.. 3లో



అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్.. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు: మోదీ 3లో

## వడ్లకు రూ.500 బోనస్,

# హైడ్రాకు ఫుల్ పవర్స్

### మూడు యూనివర్సిటీలకు పేరు మార్పు.... కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 20:** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించి.. అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలపై బుల్డోజర్లను ప్రయోగిస్తూ.. అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తోన్న హైడ్రాకు.. విస్తృత అధికారాలు ఇస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు వడ్లపై 500 రూపాయల బోనస్ ఇచ్చే అంశంపై కూడా చర్చించిన మంత్రి వర్గం.. సానుకూల నిర్ణయం తీసుకుంది. కాగా.. ఈ ఏడాది నుంచే రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించినట్టుగా.. మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. కోటీ మహిళా విశ్వవిద్యాలయం పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీగా, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.



సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వివరించారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, రైల్వే లైన్లు ధ్వంసం కావడంతోపాటు భారీ ఎత్తున పంట నష్టం సంభవించింది. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు రావడంతో ప్రజలు కట్టుబట్టలతో బయట పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. భారీ వర్షాలు వస్తాయని వాతావరణశాఖ చేసిన హెచ్చరికతో ప్రభుత్వం అప్రమత్తం కావడంతో చాలా వరకు ప్రాణనష్టం జరగకుండా అధికారులు నిలువరించగలిగామని మంత్రులు తెలిపారు. అలాగే మూసీ నదిని సుందరీకరించేందుకు కేబినెట్‌లో చర్చించామని వారు తెలిపారు.




## సింగరేణి కార్మికులకు ప్రభుత్వం దసరా కానుక

# ఒక్కో ఉద్యోగికి రూ.1.90 లక్షల బోనస్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 20:** సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ప్రకటించింది. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల బోనస్‌ను ప్రకటించగా, అందులో ఒక్కో సింగరేణి కార్మికుడికి సగటున రూ.1.90 లక్షల బోనస్ అందనుంది. గతేడాది కంటే రూ.20 వేలు అదనంగా సింగరేణి కార్మికులకు బోనస్?గా అందింది. అలాగే సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒప్పంద కార్మికులు ఒక్కొక్కరికీ రూ.5 వేలు బోనస్ ఇవ్వనుంది. 2023-24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు కాగా, ఆ లాభాల్లో 33 శాతాన్ని ప్రభుత్వం బోనస్‌గా ప్రకటించింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 'సింగరేణి రాష్ట్రానికే తలమానికమైన సంస్థ. 2023-24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాం. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నాం. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు బోనస్ వస్తుంది. సింగరేణిలో శాశ్వత ఉద్యోగులు 41,837. సింగరేణిలో ఒప్పంద ఉద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. సింగరేణి ఒప్పంద ఉద్యోగులకు ఒకొక్కరికి రూ.5 వేల బోనస్ ఇవ్వనున్నాం. సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నాం.' అని తెలిపారు.

## ప్రజాభవన్‌లో 'ప్రజావాణి'కి ఫుల్ రెస్పాన్స్ .. 401 దరఖాస్తులు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 20: ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 401 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, విద్యుత్ శాఖ సింగరేణి కు సంబంధించి 51, ఎస్సీ సంక్షేమంకు సంబంధించి 46, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 45, హెూం శాఖ కు సంబంధించి 28 ఇతర శాఖలకు సంబంధించి 115 దరఖాస్తులు అందియని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు



విదేశీ పర్యటనల్లో రాహుల్ పచ్చి అబద్దాలు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు 2లో




## ఇక నుండి ఆర్టీసీ బస్సుల్లో టికెట్ కోసం క్యూఆర్ కోడ్ పేమెంట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 20:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఇకపై బస్ టిక్కెట్‌లకు క్యూఆర్ కోడ్ చెల్లింపులను ఆమోదించనున్నట్లు ప్రకటించింది. ఈ చర్య ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచడం , చెల్లింపు ప్రక్రియను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. నివేదికల ప్రకారం, ఫోన్ పే. గూగుల్ పే , క్రెడిట్ , డెబిట్ కార్డ్‌లతో సహా వివిధ డిజిటల్ చెల్లింపు పద్ధతులను అనుమతించే వ్యవస్థను అమలు చేయాలని టీజీఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశించారు. ప్రయాణీకులు వారి మొబైల్ పరికరాల నుండి నేరుగా చెల్లింపులు చేయడానికి క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయవచ్చు .డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి , నగదుపై ఆధారపడటాన్ని తగ్గించడానికి టీజీఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది.



చేతకానప్పుడు హామీలు ఎందుకిచ్చారు కేటీఆర్ 2లో


## ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌కు ఊరట



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 20:**ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికు ఊరట లభించింది. ఈ కేసులో బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి వేసిన పిటిషన్ కేవలం అపోహ మీద ఆధాపడి దాఖలైందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. విచారణను ప్రభావితం చేశారనడానికి ఆధారాలు, సాక్ష్యాలు లేవు కాబట్టి.. పిటిషన్‌ను ఈ దశలో ఎంటర్‌టైన్ చేయడం లేదని వెల్లడించింది. ప్రతివాదిగా ఉన్న రేవంత్ రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవు. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చునని తీర్పునిచ్చింది సుప్రీం కోర్టు. అలాగే ఈ కేసు ప్రాసిక్యూషన్‌లో సీఎం రేవంత్‌ను జోక్యం చేసుకోవద్దని ఆదేశించింది. ఏసీబీ కూడా ఈ కేసు, ప్రాసిక్యూషన్‌కి సంబంధించి ప్రతివాదిగా ఉన్న రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని స్పష్టం చేసింది. స్పెషల్ ప్రాసిక్యూటర్‌కి ఏసీబీ కూడా పూర్తి సహకారం ఇవ్వాలని తెలిపింది. అటు సుప్రీంకోర్టు జడ్జి పర్యవేక్షణలో ప్రాసిక్యూటర్ పనిచేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రేవంత్ రెడ్డి హెూంమంత్రిగా ఉన్నారని.. ఓటుకు నోటు కేసు దర్యాప్తు చేస్తున్న సంస్థ ఏసీబీ నేరుగా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపున న్యాయవాదులు వాదించగా.. హైకోర్టును మార్చినా సరే.. దర్యాప్తు సంస్థ అదే ఉంటుందని పేర్కొంటూ సుప్రీం కోర్టు జడ్జి ధీటుగా బదులిచ్చారు. ఇక బీఆర్ఎస్ నేతల తరఫున వాదనలు సీనియర్ న్యాయవాది ఆర్యామ సుందరం, డీఎస్ నాయుడు కోర్టుకు వినిపించిన సంగతి తెలిసిందే. మరోవైపు పీసీసీ నేత ఫేస్ బుక్ పోస్టును వాదనల్లో ప్రస్తావించారు పిటిషనర్ తరపు న్యాయవాదులు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా లేరని ప్రభుత్వ తరపు న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు. దీంతో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు, క్షమాపణలను ధర్మాసనం తీర్పులో ప్రస్తావించింది.

## నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత ఇష్యూ.. తెలంగాణ విద్యార్థులకు ఊరట

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 20:నీట్ కౌన్సెలింగ్ లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. హైకోర్టు ను ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పింది. కాగా, స్థానికత వ్యవహారంపై హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం సవాలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. విచారణ




సందర్భంగా ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు తెలిపారు. స్థానికతను నిర్ధారిస్తూ.. నాలుగు రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నది. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా.. మళ్ళీ కోర్టును ఆశ్రయించారన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనలను విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికత దూరం చేయకూడదన్నారు. మెరిట్స్‌లోకి వెళ్లే అంత సమయం ఇప్పుడు లేకపోవడంతో.. రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సీజేఐ కోరారు. విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. తదుపరి విచారణ నిమిత్తం ప్రతివాదులందరికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్‌కి హారయ్యేందుకు అవకాశం కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన ధర్మాసనం తీర్పు చెప్పింది.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్


ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## కాళేశ్వరం కొట్టుకపోతే మల్లన్నసాగర్‌కు 21 టీఎంసీల నీళ్లు ఎట్లొచ్చినయ్..? : హరీశ్‌రావు



ఇయ్యాల్టి న్యూస్, సిద్ధి పేట, సెప్టెంబర్ 30:కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని చూసేందుకు వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు.



## విదేశీ పర్యటనల్లో రాహుల్ పచ్చి అబద్ధాలు

### కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 20: పార్లమెంటులో రాహుల్ గాంధీ పనితీరు ఇలా ఉందని, పైగా విదేశీ పర్యటనల్లో పచ్చి అబద్ధాలు చెబుతున్నారని కేంద్ర బొగ్గు, గణుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి అన్నారు. ఇటీవల విదేశీ పర్యటల్లో భాగంగా రాహుల్ గాంధీ బీజేపీ పట్ల చేసిన వ్యాఖ్యలపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీగా పార్లమెంటులో రాహుల్ గాంధీ హాజరు శాతానికి సంబంధించిన వివరాలను పోస్ట్ చేశారు. ఇందులో రాహుల్ గాంధీ 15వ లోక్ సభలో 43 శాతం హజరుతో 2 చర్చల్లో పాల్గొని ఎటువంటి ప్రశ్నలు అడగలేదని, అలాగే 16వ లోక్ సభలో 52 శాతం హాజరై 14 చర్చల్లో పాల్గొని కూడా సున్నా ప్రశ్నలు అడిగారని తెలిపారు. ఇక 17వ లోక్ సభలో 51 శాతం హాజరుతో 99 ప్రశ్నలు అడిగారని పేర్కొన్నారు. దీనిపై ఆయన.. పార్లమెంటులో మోదీ ప్రభుత్వం తనని, తన పార్టీని మాట్లాడనివ్వడం లేదని విదేశీ పర్యటనల్లో రాహుల్ గాంధీ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. లోక్ సభ గత 3 సమావేశాలను గమనిస్తే.. రాహుల్ గాంధీ ఎన్నిసార్లు హాజరయ్యారు, ఎన్నిసార్లు ప్రజాసమస్యల మీద స్పందించారో అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. ఇక ఇతర ఎంపీల పనితీరు, హాజరు సగటుతో పోలిస్తే.. రాహుల్ గాంధీ రికార్డ్ చాలా పేలవంగా ఉందని కిషన్ రెడ్డి ఆరోపించారు.

## సాధ్యం కానీ ధరలకు నెయ్యి కాంట్రాక్ట్

## కాంట్రాక్టర్‌పై న్యాయపరమైన చర్యలు: టీటీడీ ఈవో



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 30:దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూ కల్తీ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు స్పందించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలోనే ల్యాబ్ టెస్టులు నిర్వహించామని తెలిపారు. నాసిరకం నెయ్యి కారణంగానే లడ్డూ ప్రసాదం నాణ్యత లోపించిందని ఈవో స్పష్టం చేశారు. తిరుమల ప్రసాదంలో వాడుతోంది నెయ్యా, నూనె అనే అనుమానాలు రావడంతో సరఫరాదారులకు వార్నింగ్ ఇచ్చామన్నారు టీటీడీ ఈవో శ్యామల రావు. కల్తీ పరిశీలనకు 75లక్షలతో ఏర్పాటు చేయగల ల్యాబ్ కూడా ఏర్పాటు చేయలేదని, గతంలో సరైన పరీక్షలు చేయకపోవడంతో సరఫరాదారులు కల్తీ చేసే అవకాశమిచ్చారని శ్యామల రావు స్పష్టం చేశారు. అలాగే, గతంలో సాధ్యంకానీ ధరలకు ప్రసాదం నెయ్యి కాంట్రాక్ట్ ఇచ్చారని, 220 నుంచి 410 రూపాయలకు ఎలా కాంట్రాక్ట్ ఇచ్చారో అర్థం కాలేదని టీటీడీ ఈవో శ్యామల రావు అన్నారు. తక్కువధరకు కొనడం వల్ల నాణ్యతపై కంట్రోల్ ఉండదని ఇంత తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు. తిరుమల శ్రీవారికి పెట్టే నైవేద్యంలో మే నుంచి మార్పులు చేశామని టీటీడీ ఈవో శ్యామల రావు తెలిపారు. గతంలో ఆర్గానిక్ ఆవు నెయ్యి, బియ్యం, బెల్లం ఓ సంస్థ నుంచి తీసుకున్నారని వాటి వల్ల ప్రసాదం నాణ్యత తగ్గిందని ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీంతో నిపుణుల కమిటీ ద్వారా పరీక్షలు చేయిస్తున్నామని శ్యామలరావు అన్నారు. ప్రస్తుతం నైవేద్యానికి వాడుతున్న సేంద్రీయ పదార్థాలను కూడా తాత్కాలికంగా నిలిపివేశామని ఆయన అన్నారు. కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం టీటీడీ చరిత్రలో ఇదే తొలిసారి అని ఈవో శ్యామలరావు స్పష్టం చేశారు.

### శ్రీవారి లడ్డూ వివాదం.. వైఎస్ జగన్ రియాక్షన్




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 30: శ్రీవారి లడ్డూ వివాదంపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. లడ్డూ తయారీ చేసే నెయ్యిలో కొవ్వు అనేది ఓ కట్టు కథ అని ఆయన పేర్కొన్నారు. ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా అని ప్రశ్నించారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం చంద్రబాబుది అంటూ తీవ్రంగా విమర్శించారు. ఒక సీఎం ఇలా అబద్ధాలు ఆడడం ధర్మమేనా?, భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అంటూ ప్రశ్నించారు. ప్రతి 6 నెలలకు ఓ సారి నెయ్యి సరఫరా కోసం టెండర్లను పిలుస్తారని జగన్ వివరించారు. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్ష విధానాలను ఎవరూ మార్చలేదన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమల లడ్డూ తయారీ జరుగుతోందన్నారు. ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతోందన్నారు. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ ఎన్ఏబీఎల్ సర్టిఫికేట్ తీసుకుని రావాలన్నారు. ప్రతి ట్యాంకు శాంపిల్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని, మూడు టెస్టులు పాసైతేనే ఆ సామాగ్రిని టీటీడీ అనుమతిస్తుందని జగన్ వివరించారు. చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్ధాలు చెబుతున్నారని జగన్ అన్నారు. జులై 12 శాంపిల్స్ తీసుకున్నారు.. అప్పుడు ఎవరు ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నెయ్యి శాంపిల్స్ తీసుకున్నారని చెప్పారు. జులై 17న ఎన్డీడీబీకి నెయ్యి శాంపిల్స్ పంపించారని.. ఎన్డీడీబీ ఆ రిపోర్టును జులై 23న అందజేసిందన్నారు. జులై 23న రిపోర్టు ఇస్తే ఇప్పటివరకు చంద్రబాబు ఏం చేశారని జగన్ ప్రశ్నించారు. జులై 23న రిపోర్టు వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం విడ్డూరమన్నారు..

## చేతకానప్పుడు హామీలు ఎందుకిచ్చారు:కేటీఆర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 20:అమలు చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకని..? ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటాక బోడి మల్లన్న అన్నట్లుంది కాంగ్రెస్ పాలన అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తాజాగా రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడని.. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేళ బీరాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని కేటీఆర్ విమర్శలు చేశారు. తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడని.. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారని, నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారని.. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? అని నిలదీశారు. 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారని... చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన అని దుయ్యబట్టారు. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కాని..నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరని, గద్దెనెక్కాక గొంతుకోసిన వారిని అస్సలు వదిలిపెట్టరని, ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

## శ్రీవారి లడ్డూ వివాదంపై ఏపీ సీఎం ఉన్నతస్థాయి సమీక్ష



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 30:టీటీడీ లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం హాట్ టాపిక్‌గా మారిపోయింది.. ఎన్డీఏ శాసన సభా పక్ష సమావేశంలో దీనిపై హాట్ కామెంట్లు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు.. శుక్రవారం మంత్రులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.. సమగ్ర వివరాలతో ఘటనపై సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను ఆదేశించారు ముఖ్యమంత్రి.. శ్రీవారి ఆలయ ప్రతిష్ట, భక్తుల మనోభావాలకు భంగం కలిగించినవారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు..తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలను, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందన్నారు.. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్ లతో చర్చించి చర్యలు తీసుకుంటాం. భక్తుల విశ్వాసాలను, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని ప్రకటించారు సీఎం చంద్రబాబు నాయుడు.. కాగా, తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంలో.. అటు కూటమి నేతలు.. ఇటు వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధమే జరుగుతోంది.. తమ హయాంలో ఎలాంటి తప్పు జరగలేదంటున్న వైసీపీ నేతలు.. దానికి చివరకు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే..

## నేడు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పర్యటన



ఇయ్యాల్టి న్యూస్, మిడ్జిల్, సెప్టెంబర్ 30: మహబూబ్ నగర్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నేడు శనివారం మిడ్జిల్ మండలం దోనూర్ వల్లభరావుపల్లి, అయ్యవారిపల్లి, వాడియాల్, వేముల, మిడ్జిల్ తదితర గ్రామాల్లో పర్యటించనున్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సొంత నిధులతో బూట్లు పంపిణీ చేయనున్నారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

## బ్యాంకులు షరతులు లేకుండా పేదలకు రుణాలు ఇవ్వాలి

### ఈటల రాజేందర్



ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 30:పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈదేశంలో తెల్లరేషన్ కార్డు సంఖ్య తగ్గాలన్నారు. ఉచితాలు వద్దు మేం బ్రతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలని తెలిపారు. దేశం అటువైపు వెళ్ళాలి.. ప్రజలు వారి కాళ్ళ మీద బ్రతికే దిశగా ఎదగాలన్నారు. శుక్రవారం పీఎం విశ్వకర్మ మొదటి వార్షికోత్సవ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్. విద్యానగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ట్రైనింగ్ అని తెలిపారు. ఆడపిల్లలు కూడా సమాజంలో సమానంగా ఎదుగుతున్నారని అన్నారు. తిండికి లేకపోయినా తల్లిదండ్రులు పిల్లల్ని చదివిస్తున్నారని అన్నారు. భారతదేశం యువశక్తి గల దేశం.. ఆ యువశక్తి పాన్ డబ్బాల దగ్గర ఉండకూడదు అని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ట్రైనింగ్ ఇప్పిస్తుందని తెలిపారు. ప్రోత్సాహకాలు అందిస్తుందని.. నా తపన కూడా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. స్వయంశక్తి మీద బ్రతికేలా చేయడం అని తెలిపారు. పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. పెద్దలు బ్యాంక్ రుణాలు ఎగ్గొడుతున్నారేమో కానీ మన మహిళా సంఘాలు 98 శాతం రిపేమెంట్ చేస్తున్నాయన్నారు.

## లేబర్ ఆఫీసు ముందు ధర్నా విజయవంతం చేయండి: సీఐటీయూ



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 30: ఎల్లుండి 23న చలో లేబర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంత చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం నగర కార్యదర్శి డీఎల్ మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ అంబర్ పేట జోన్ కమిటీ కన్వీనర్ జి.రాములు ఆధ్వర్యంలో గోల్నాక భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీఎల్ మోహన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం భవననిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ కార్డుపై వచ్చే సదుపాయలను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కార్మికులు అనేక సంవత్సరాలు పోరాటం చేసి సాధించుకున్న సంక్షేమ పథకాలను ప్రైవేటుకు అప్పగించడాన్ని నిరసిస్తూ ఈ నెల 23న కార్మిక శాఖ కార్యాలయం వద్ద చేపడుతున్న ధర్నాలో పాల్గొనాలని ఆయన కార్మికులను కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కాశన్న, సాయిలు, భూషణం, వీరబాబు, రేణుక, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## చవకబారు విమర్శలు మానుకో..?

### కేటీఆర్‌కు మంత్రి దామోదర హెచ్చరిక



ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 30:చవకబారు విమర్శలు మానుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరోసారి హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ స్కీమ్‌లను పదేండ్లు భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్, ఇప్పుడు నీతులు చెప్పేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటని శుక్రవారం ట్విట్టర్ వేదిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో హాస్పిటళ్లకు బకాయిలు విడుదల చేయకుండా, ప్యాకేజీల రేట్లు రివైజ్ చేయకుండా ఆరోగ్యశ్రీ పేషెంట్లకు వైద్యం అందకుండా చేశారని, ఈహెచ్ఎస్ కింద ట్రీట్‌మెంట్ కోసం పోయిన ఉద్యోగులు, పెన్షనర్లను కార్పొరేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అవమానిస్తుంటే చోద్యం చూశారని ధ్వజమెత్తారు. మా వేతనాల్లో నుంచి కంట్రిబ్యూషన్ ఇస్తాం, స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేయండంటూ ఉద్యోగులు, పెన్షనర్లు కోరినా మీరు పట్టించుకోలేదన్నారు. పదేండ్లు మోసం చేసింది చాలదన్నట్టు ఎన్నికల ముందు హడావుడిగా ఓ డమ్మీ జీవో ఇచ్చి మరోసారి ఉద్యోగులను మోసం చేసే కుట్రలు చేశారని ఆరోపించారు. ఉద్యోగులు మీ కుట్రలు, కుతంత్రాలు తెలుసుకోలేనంత అమాయకులేమి కాదని ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ఇలాంటి చవకబారు విమర్శలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, పదేండ్లలో మీరు చేయలేకపోయిన ప్యాకేజీల రివిజన్‌ను 6 నెలల్లోనే చేసి చూపించామన్నారు. కొత్తగా 163 రకాల ప్రొసీజర్లను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్లు కోరుకున్నట్టుగా వారికి ఆమోదయోగ్యమైన రీతిలో ఈహెచ్ఎస్‌ను అమలు చేయబోతున్నామన్నారు.

## మహిళలను వేధిస్తే సహించేంది లేదు..

### సీతక్క హెచ్చరిక



ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 30:మహిళలు సమాజ సృష్టికర్తలు అని మంత్రి సీతక్క అన్నారు. సమాజంలో స్త్రీల పట్ల ఇంకా చిన్న చూపు చూసే మనస్తత్వం ఉందని అందువల్లే మహిళలు వెనుకబడి ఉన్నారని అన్నారు. శుక్రవారం మాదాపూర్ టెక్ మహీంద్రా లెర్నింగ్ వరల్డ్‌లో తెలంగాణ సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్కింగ్ (ఐడబ్ల్యుఎన్) నిర్వహించిన వార్షిక లీడర్‌షిప్ కాన్క్లేవ్ 2024 10వ ఎడిషన్‌లో సీతక్క పాల్గొని మాట్లాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్న స్త్రీలు తోటి మహిళకు తగిన ప్రోత్సాహం అందించాలని సూచించారు. పని ప్రదేశాలలో మహిళల వేధింపులపై స్పందిస్తూ.. పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులను సహించేది లేదని హెచ్చరించారు. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు ధైర్యంగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పని ప్రదేశంలోనే మహిళలకు రక్షణ లేకుంటే ఇంకా వారెక్కడ సురక్షితంగా ఉంటారని ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తలు నగరాలకే పరిమితం కాకూడదని గ్రామీణ పారిశ్రామికవేత్తలు ఎదిగినప్పుడే సమాజంలో అంతరాలు తగ్గుతాయన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ఆమె పిలుపునిచ్చారు. దీని వల్ల మరింత ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగం తగ్గుతుందన్నారు. మహిళల రక్షణ కోసం ఇటీవల ప్రభుత్వం టీ సేఫ్ యాప్ ను తీసుకొచ్చిందని గుర్తు చేశారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్

## పోలీస్ అకాడమీలో 76వ ఐపీఎస్ ప్రొబేషనర్ల ఔట్ పరేడ్..



ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 30:హైదరాబాద్ నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శుక్రవారం 76వ ఐపీఎస్ ప్రొబేషనర్ల ఔట్ పరేడ్ జరిగింది. 2023 బ్యాచ్‌కు చెందిన 188 మంది ట్రైనీ ఐపీఎస్‌లు తమ శిక్షణను పూర్తి చేశారు. వీరిలో 56 మంది మహిళా ఐపీఎస్‌లు ఉన్నారు. 76వ రెగ్యులర్ రిక్రూట్ ఐపీఎస్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు కేంద్ర హోం మంత్రి నిత్యానంద రాయ్ హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న 188 మందిలో 109 మంది ఇంజినీరింగ్, 15 మంది ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అలాగే న్యాయశాస్త్రంలో నలుగురు, ఆర్ట్స్‌లో 28 మంది, సైన్స్‌లో 22 మంది, వాణిజ్యంలో ఎనిమిది మంది, ఇతర డిగ్రీల్లో ఇద్దరు గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అలాగే 188 మంది ట్రైనీ ఐపీఎస్‌లకు యువత ఎక్కువ. 25 ఏళ్లలోపు వారు 15 మంది, 25-28 ఏళ్లలోపు వారు 102 మంది ఉన్నారు. మహిళా ఐపీఎస్ అధికారులు 54 మంది ఉండగా అందులో 38 మంది అవివాహితులే. అలాగే, 134 మంది పురుషులలో 116 మంది అవివాహితులే. కాగా, 76వ ఆర్ఆర్ (రెగ్యులర్ రిక్రూట్) ఐపీఎస్ బ్యాచ్‌లో 188 మంది భారతీయులు, 19 మంది విదేశీయులు ఫేజ్-1 బేసిక్ కోర్సులో మొత్తం 207 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ తెలిపారు. 19 మంది విదేశీయుల్లో నేపాల్, భూటాన్, మారిషస్, మాల్దీవులకు చెందిన వారున్నారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 21 సెప్టెంబర్ 2024



# దూసుకుపోయిన స్టాక్ మార్కెట్... 1,359 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, సెప్టెంబర్ 20 : దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం దూసుకుపోయాయి. భారీ లాభాలను మూటకట్టుకున్నాయి. అమెరికా ఫెడ్ రేట్ల తగ్గింపు, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూలతలతో సూచీలు జీవనకాల గరిష్ఠాలను అధిగమించాయి. సెన్సెక్స్ తొలిసారి 84 వేల మార్కును అందుకుంది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,359 పాయింట్లు పెరిగి 84,544కు చేరుకుంది. నిఫ్టీ 375 పాయింట్లు లాభపడి 25,790 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:మహీంద్రా అండ్ మహీంద్రా (5.57%), ఐసీఐసీఐ బ్యాంక్ (3.77%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (3.66%), ఎల్ అండ్ టీ (3.07%), భారతి ఎయిర్ టెల్ (2.84%).టాప్ లూజర్స్:స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (-1.07%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.33%), టీసీఎస్ (-0.27%), బజాజ్ ఫైనాన్స్ (-0.07%).




# అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్..

## తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు: మోదీ



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 20 : కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్ధానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తన్నట్లు ఆయన ఆరోపించారు. శుక్రవారం చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు.

# ఓరి నాయినో.. పిల్లాడు అనుకున్నారా లేక తాడనుకున్నారా..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 20 : ప్రతిరోజు సోషల్ మీడియాలో అనేక రకాల వీడియోలు చూస్తూనే ఉంటాము. అయితే అందులో కంటెంట్ ఉన్న వీడియోలు మాత్రమే వైరల్ అవుతుండడం చూస్తూనే ఉన్నాం. ఇలా ఎక్కువగా ఫన్ క్రియేట్ చేసే వీడియోలు, అలాగే అప్పుడప్పుడు జంతువులకు సంబంధించిన వీడియోలు ఎక్కువ వైరల్ అవడం జరుగుతూ ఉంటుంది. ఇకపోతే తాజాగా కొందరు ఆఫ్రికన్ ఖండం సంబంధించిన పిల్లల వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఈ వీడియో గురించి పూర్తి వివరాలు చూస్తే..వీడియో మొదలయినప్పటి నుండి చివరి దాకా పాప్ సింగర్ షకీరా ఆలపించిన వాక.. వాక.. పాటతో కొనసాగుతుంది. ఈ వీడియోలో మొదట ఫుట్ బాల్ ఆటలో భాగంగా ఓ అబ్బాయి తన తోటి ఆటగాళ్లను దాటుకుంటూ బాలును గోలుగా మలుస్తాడు. అయితే ఆ తర్వాత గోల్ సెలబ్రేషన్ నేపథ్యంలో అందరూ ఒక చోటికి చేరి డాన్స్ చేయడానికి ప్రిపేర్ అవుతారు. ఇక్కడే అసలైన కథ మొదలవుతుంది. ఆరు లేదా ఏడు సంవత్సరాల పిల్లాడిని ఇద్దరూ పిల్లలు చేతులతో పట్టుకొని పైకి ఎగరవేస్తారు. ఆ తర్వాత ఆ పిల్లాడిని ఓ తాడుల పైకి కిందకి ఊపుతూ అచ్చం స్కిప్పింగ్ తాడులా వాడుతారు. అలా ఆ పిల్లాడిని కిందకు పైకి ఊపుతున్న సమయంలో కొందరు పిల్లలు అతనిని దాటుకుంటూ స్కిప్పింగ్ చేసేలాగా చేయడం ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. ఈ వీడియో చూసిన నెటిజెన్స్ రకరకాలుగా కామెంట్ చేస్తున్నారు. పిల్లాడిని అలా చేస్తే ఏదైనా జరిగితే ఎలా అంటూ చాలామంది కాస్త ఆగ్రహిస్తుండగా.. మరికొందరేమో వారి ట్యాలెంట్ చూసి మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు. పిల్లల టాలెంట్ సూపర్ అంటూ వారిని అభినందిస్తున్నారు.



# ఆఖరికి పాకిస్థాన్ దగ్గరా అణ్వాస్త్రాలున్నాయ్..

## డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 20: ఈ ప్రపంచానికి అతిపెద్ద ముప్పు అణ్వస్త్రాలని అమెరికా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అందరూ భూతాపం, పర్యావరణం గురించి మాట్లాడుతుంటారని.. తాను మాత్రం ప్రపంచ దేశాల దగ్గర ఉన్న అణ్వాయుధాలే పెను విపత్తుగా భావిస్తానని చెప్పారు. ఆఖరికి పాకిస్థాన్ కూడా అణ్వాయుధాలను అందిపుచ్చుకున్నదని ఆ దేశాని చులకన చేస్తూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిషిగావ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. తాను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మానవాళికి పెను విపత్తును తెచ్చిపెట్టే అణ్వస్త్రాలపై తానే స్వయంగా నిఘా ఉంచే వాడినని.. ప్రస్తుతం పరిస్థితి మారిపోయిందని అన్నారు. ఇప్పుడు పాకిస్థాన్ కూడా తన అణ్వాయుధాలను పెంచుకునే పరిస్థితికి వచ్చిందని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రపంచ దేశాలు పాకిస్థాన్ దగ్గర ఎన్ని అణ్వాయుధాలు ఉన్నాయనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. 2023 సెప్టెంబర్ నాటికి పాకిస్థాన్ దగ్గర 170 వరకు అణు వార్ హెడ్స్ ఉన్నాయని తేలింది. ఆ సంఖ్యను 2025 నాటికి 200కి చేర్చడమే లక్ష్యంగా ఆ దేశ అణు శాస్త్రవేత్తలు పని చేస్తున్నారు. వాస్తవానికి పాకిస్థాన్ ఎన్నడూ తన న్యూక్లియర్ ప్రోగ్రామ్ గురించి వాస్తవాలు చెప్పలేదు. అందుకే పాకిస్థాన్ దగ్గర ఎన్ని అణ్వాయుధాలు ఉంటాయన్న విషయంలో నిర్ధారణ లేనప్పటికీ.. ఆ దేశం సిద్ధం చేస్తున్న లాంచ్ పాడ్స్ ఆధారంగా వాటిని లెక్కగట్టినట్లు అమెరికా అణు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# పేజర్ పేలుళ్లలో 879 మంది మృతి..రహస్య నివేదిక వెలుగులోకి



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 20 : లెబనాన్ లోని సాయుధ సమూహం హిజ్బుల్లా సభ్యుల పేజర్లు, వాకీ టాకీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలలో సంభవించిన పేలుళ్లపై సంస్థ అంతర్గత సైనిక విభాగం యొక్క రహస్య నివేదిక వెలుగులోకి వచ్చింది. 131 మంది ఇరానియన్లు, 79 మంది యెమెన్‌లతో సహా ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలలో పేలుళ్ల వల్ల 879 మంది హిజ్బుల్లా సభ్యులు మరణించారని నివేదిక పేర్కొంది. ఇందులో 291 మంది సీనియర్ అధికారులు మరణించారు. ఈ నివేదికను హిజ్బుల్లా నాయకుడు సయ్యద్ హసన్ నస్రల్లాకు పంపారు.కమ్యూనికేషన్ పరికరాలు 5 నెలల క్రితం సభ్యులకు పంపిణీ చేసిన గోల్డ్ అపోలో పేజర్ అని నివేదిక పేర్కొంది. వాటిని ఆ సభ్యులు నడుముకు కట్టుకునేవారు. ఇజ్రాయెల్ అనుసరించిన దాడి పద్ధతి వల్ల సభ్యుల పునరుత్పత్తి అవయవాలు, తల, కళ్లకు గాయాలయ్యాయని నివేదిక పేర్కొంది. మూడు అలారంలు మోగిన తర్వాత సందేశాన్ని చదవడానికి బటన్‌ను నొక్కినప్పుడు పేలుడు సంభవించింది. ఈ దాడిలో పలువురికి స్వల్ప గాయాలు కాగా, మరికొందరు పూర్తిగా వికలాంగులయ్యారు. మంగళవారం, బీరూట్‌లోని హిజ్బుల్లా సభ్యులకు చెందిన పేజర్లలో పేలుళ్లు సంభవించాయి. బుధవారం, హిజ్బుల్లా సభ్యులకు చెందిన వాకీ టాకీలు, రేడియోలు, ఇతర పరికరాలను మళ్లీ పేల్చినప్పుడు పేజర్ పేలుళ్ల నుండి లెబనాన్ ఇంకా కోలుకోలేదు. ఇప్పటి వరకు, ఈ పేలుళ్లలో 37 మంది మరణించారు. అందులో 3,000 మంది గాయపడ్డారు. అయితే, హిజ్బుల్లా నివేదిక మృతుల సంఖ్య ఎక్కువగా ఉందని పేర్కొంది. దీనికి ఇజ్రాయెల్ బాధ్యత వహిస్తుందని లెబనాన్ పేర్కొంది.

## చెన్నైలో దారుణం అప్పు తీర్చలేదని...


# స్నేహితుడి కొడుకులను చంపి..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 20 తమిళనాడుతో దారుణం చోటు చేసుకుంది. తీసుకున్న అప్పు చెల్లించలేదని స్నేహితుడి ఇద్దరు కొడుకులను మరో స్నేహితుడు చంపాడు. ఈ ఘటన తిరుపత్తూరు జిల్లా అంబూరులో చోటు చేసుకుంది. వసంత్ కుమార్ అనే వ్యక్తి తన స్నేహితుడు యోగరాజ్ కు 14 వేల అప్పు ఇచ్చాడు. కొన్ని కారణాల చేత స్నేహితుడి దగ్గర తీసుకున్న అప్పు చెల్లించలేకపోయాడు. అప్పు చెల్లింపుపై ఇరువురు మధ్య గత కొన్నిరోజులుగా గొడవలు జరుగుతూనే ఉన్నాయి. అప్పు చెల్లించడానికి మరికొద్ది రోజులు సమయం కోరడంతో ఆగ్రహంతో స్నేహితుడు యోగరాజ్ ఇద్దరు కుమారులైన యోగిత్ (6), దర్శన్ (4)లకు స్నాక్స్ కొనిస్తానని తీసుకెళ్ళి కొట్టి చంపాడు వసంత కుమార్. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. పోలీసుల విచారణలో 14,000 అప్పు చెల్లించకపోవడంతో యోగరాజ్ పిల్లల్ని కొట్టి చంపినట్లు వసంత్ కుమార్ ఒప్పుకున్నారు.

# ఐఫోన్ 16 కోసం ఎగబడ్డ జనం


## తెల్లవారుజాము నుంచే యాపిల్ స్టోర్ల ముందు భారీ క్యూ లైన్లు!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 20 :టెక్ ప్రియులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న యాపిల్ ఐఫోన్ 16 సిరీస్ ఫోన్ల విక్రయం దేశ వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమైంది. ఈ ఫోన్‌లను కొనుగోలు చేసేందుకు జనాలు తెల్లవారుజాము నుంచే యాపిల్ స్టోర్‌ల ముందు బారులు తీరారు. ముంబై, ఢిల్లీ సహా పలు నగరాలలోని యాపిల్ స్టోర్‌ల ముందు కొనుగోలుదారులు భారీగా క్యూ కట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఇక ఇటీవల యాపిల్ సంస్థ ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ ప్రో మ్యాక్స్ అనే నాలుగు వేరియంట్లలో ఐఫోన్ 16 సిరీస్ ఫోన్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. యాపిల్ ఇంటెలిజెన్స్(ఏఐ), కొత్త చిప్ ఏ18తో వచ్చిన ఈ మొబైల్స్‌లో అధునాతన కెమెరా కంట్రోల్ బటన్, యాక్షన్ బటన్ అనే రెండు కొత్త బటన్లను యాపిల్ జత చేసింది. చూడగానే ఆకట్టుకునే డిజైన్ వీటి సొంతం. కాగా, ఐఫోన్ 16 ప్రారంభ ధర రూ. 79,900, ఐఫోన్ 16 ప్లస్ ప్రారంభ ధర రూ. 89,900, ఐఫోన్ 16 ప్రో ప్రారంభ ధర రూ. 1,19,900, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ ప్రారంభం ధర రూ. 1,44,900గా సంస్థ నిర్ణయించింది.

## ఆయుధాలు వీడండి.. లేదంటే..

# నక్సల్స్‌కు అమిత్ షా వార్నింగ్



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 20: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నక్సల్స్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఆయుధాలను వదిలిపెట్టాలని ఆయన కోరారు. హింసను వీడి ఆయుధాలు అప్పగించాలని, నక్సల్స్ సరెండర్ కావాలని ఆయన తెలిపారు. ఒకవేళ నక్సల్స్ లొంగిపోని పక్షంలో.. ఎరివేత ఆపరేషన్ ముమ్మరంగా చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. చత్తీస్‌ఘడ్‌లో నక్సల్ హింసతో లింకున్న 55 మంది బాధితులను ఉద్దేశించి ఆయన తన నివాసంలో మాట్లాడారు. 2026 మార్చి 31వ తేదీన మావోయిస్టులు తమ చివరి శ్వాస పీల్చుకుంటారని మంత్రి అమిత్ షా హెచ్చరించారు. ఈ దేశం నుంచి నక్సల్ హింస, ఐడియాలజీని రూపుమాపాలని ప్రధాని మోదీ నిర్ణయించినట్లు మంత్రి షా తెలిపారు.

# కండ్లు పీకేసి, యాసిడ్‌తో కాల్చి....దారుణంగా చంపేశారు..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 20 : బీహార్‌లోని షేక్‌పురాలో దారుణ హత్య ఘటన వెలుగు చూసింది. నేరస్థులు ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి అతని కళ్లను పీకేసి చంపారు. అంతేకాకుండా.. మృతుడి ఆధారాలు కనిపెట్టకుండా ఉండేందుకు.. మృతదేహాన్ని యాసిడ్ పోసి కాల్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటన షేక్‌పురా జిల్లా ధరేని గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం మిడిల్ స్కూల్ వెనుకాల మృతదేహాన్ని గుర్తించారు. అనంతరం ఈ ఘటనపై గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఘర్సేని గ్రామానికి చెందిన సర్వీస్ సింగ్ (55)గా గుర్తించారు. నిందితులు అతని శరీరాన్ని యాసిడ్‌తో కాల్చడానికి ప్రయత్నించారు. అంతేకాకుండా.. మృతుడి ఒక కన్ను పీకేశారని కియోటి పోలీస్ స్టేషన్ ఇంఛార్జి చెప్పారు. మృతుడు గత ఆరు నెలలుగా జార?ండ్‌లోని జంషెడ్‌పూర్‌లోని టాటానగర్‌లో నివసిస్తున్నాడు. తల్లి చనిపోవడంతో శ్రద్ధా కార్యక్రమానికి హాజరయ్యేందుకు గురువారం ఇంటికి వచ్చాడు. అనంతరం.. మధ్యాహ్నం నుంచి ఇంటి నుంచి కనిపించకుండా పోయాడు. కాగా.. మృతుడిని ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని తీసుకొచ్చి గ్రామంలోని పాఠశాల సమీపంలో పడేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శనివారం 21 సెప్టెంబర్ 2024

చూసి ముర్వాలే



## ఈ నెల 23 నుంచి 'హరి హర వీర మల్లు' చిత్రీకరణలో పవన్ కల్యాణ్




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 20:డిప్యూటీ సీఎంగా ప్రజా సేవలో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ మరో వైపు తన సినిమాల చిత్రీకరణకు కూడా సమయాన్ని కేటాయించాలని నిర్ణయించుకున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'హరి హర వీర మల్లు' మిగిలిన షూటింగ్ ను పూర్తి చేయడానికి ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇంతకు ముందు పవన్‌కల్యాణ్ బిజీ షెడ్యూల్‌ను అర్థం చేసుకున్న నిర్మాతలు ఈ సినిమాకు సంబంధించి ఇతర సన్నివేశాల చిత్రీకరణ, చిత్రానికి సంబంధించిన ఇతర కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. ఇక తాను అంగీకరించిన చిత్రాలను పూర్తి చేయాల్సిన బాధ్యతపై కూడా తనపై ఉందని భావించిన పవన్ కల్యాణ్... హరి హర వీర మల్లు మొదటి భాగం మిగిలిన షూటింగ్ ను పూర్తి చేయడానికి సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. నిర్మాతలు సమయం వృథా కాకుండా విజయవాడలోనే వేసిన సెట్‌లో హరి హర వీర మల్లు షెడ్యూల్‌ను చేయాలని ప్లాన్ చేస్తున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ నుంచి అక్కడ 'హరి హర వీర మల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశం చిత్రీకరించబోతున్నామని నిర్మాతలు తెలిపారు. ఇంతకు ముందు నిక్ పావెల్ బ్రేవ్‌హార్ట్', 'గ్లాడియేటర్', 'బోర్న్ ఐడెంటిటీ', 'ది లాస్ట్ సమురాయ్', 'రెసిడెంట్ ఈవిల్: రిట్రిబ్యూషన్' వంటి పలు హాలీవుడ్ చిత్రాలకు పనిచేశారు. ఈ భారీ యుద్ధ సన్నివేశాలను 400 మంది సిబ్బందితో పాటు భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులు, ఫైటర్లతో చిత్రీకరించనున్నారు.




## లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్‌కు షాక్..

### 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 20:లైంగిక వేధింపుల కేసులో పోలీసుల అదుపులో ఉన్న జానీ మాస్టర్ కు ఉప్పర్ పల్లి కోర్టు షాకిచ్చింది. 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అక్టోబర్ 3 వరకు రిమాండ్‌లో ఉంచాలని ఆదేశించింది.తనపై పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఓ మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో జానీ మాస్టర్ పై ఆదివారం కేసు నమోదైంది. బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగికి బదిలీ చేశారు. అతడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం ఆయన్ను గోవాలో అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు తీసుకువచ్చి శు క్రవారం ఉప్పర్ పల్లి కోర్టులో హాజరు పరిచారు.ఇదిలా ఉంటే..జానీ మాస్టర్ పై వస్తున్న ఆరోపణలపై ఇప్పటికే ఆయన భార్య అయేషా స్పందించారు. అవన్ని ఫాల్స్ ఎలిగేషన్స్ అని అన్నారు. తన భర్తను ఇండస్ట్రీలో ఎదగకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మొన్న రేవు పార్టీ అన్నారు.. ఇప్పుడు లైంగిక ఆరోపణలు చేస్తున్నారు అంటూ మండిపడ్డారు.నేషనల్ అవార్డు వచ్చిన తరువాత జానీ మాస్టర్ ను కావాలని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. బాధితురాలని చెప్పుకుంటున్న ఆ అమ్మాయి టాలెంట్‌ను చూసి డీ షో తరువాత ఆమెకు జానీ మాస్టర్ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. ఆ అమ్మాయిని వాళ్ల అమ్మ చాలా టార్చర్ చేస్తుందని, ఆమె వాళ్ల కుటుంబ విషయాలు మొత్తం తమతో షేర్ చేసుకుందని అన్నారు. 16 ఏళ్ల వయసులో అత్యాచారం జరిగితే అప్పుడు ఎందుకు చెప్పలేదని నిలదీశారు. మూడేళ్ల నుంచి ఆమె ప్రవర్తన తేడాగా ఉందని అన్నారు.



### ఎద అందాలతో మత్తెక్కిస్తూ..

## హాట్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 20: మాస్ మహారాజు రవితేజ- డేరింగ్ డాషింగ్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబోలో తెరకెక్కిన 'మిస్టర్ బచ్చన్' మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది హాట్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. ఈ మూవీతో ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకున్నది. తాజాగా భాగ్యశ్రీ లేటెస్ట్ హాట్ ఫోటోస్ నెట్టింట్లో తెగవైరల్ అవుతున్నాయి. మీరు కూడా ఓ లూక్కేయండి.




## శ్రద్ధగా అందం అంతా రాశిగా పోస్తే...

### శ్రద్ధా దాస్ గ్లామరస్ ఫోటోలు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 20: గ్లామరస్ లేడీ శ్రద్ధా దాస్ మరోసారి అందంతో నెటిజనులు కట్టిపడేసేలా ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలు షేర్ చేశారు. అవి ఎలా ఉన్నాయో ఒక్కసారి చూడండి.

## రాజమౌళి, మహేశ్ బాబు కాంబోపై బిగ్ అప్డేట్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 20:సూపర్ స్టార్ మహేశ్‌బాబు, దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి కాంబోలో వస్తున్న సినిమాపై ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ టాలీవుడ్‌ను ఊపేస్తోంది. ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుండగా, సినిమాలో తన లుక్ కోసం ప్రత్యేకంగా సిద్ధమవుతున్నాడు రాజమౌళి. ఐతే గతంలో బాహుబలి, ట్రిపుల్ ఆర్ వంటి పిరియాడికల్ డ్రామాలు అందించిన రాజమౌళి%ో% మహేశ్‌బాబు కోసం అటువంటి కథనే రెడీ చేసినట్లు తాజాగా బయటపడింది. దీంతో ఈ ఇద్దరి కాంబోపై మరింత క్రేజ్ పెరిగింది. హై-వోల్టేజ్ యాక్షన్ అండ్ అడ్వెంచరస్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ సినిమా కథ గురించి ఓ సాలిడ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ 18వ శతాబ్దపు బ్యాక్ డ్రాప్‌తో పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కనుందని టాలీవుడ్ టాక్. సినిమాకు తగ్గట్లుగా నటీనటుల?ని వందల ఏళ్ల నాటి గిరిజన తెగ లుక్స్ తెచ్చేలా ప్లాన్ చేస్తున్నాడు లెజండరీ డైరెక్టర్ రాజమౌళి.భారీ అంచనాలతో వస్తోన్న ఈ మూవీని నిర్మాత కె.ఎల్. నారాయణ రూ.1000 కోట్ల బడ్జెట్?తో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అందుకు తగ్గట్టుగానే హాలీవుడ్ టెక్నీషియన్స్ ను బుక్ చేసినట్లు చెబుతున్నారు. మహేశ్ బాబుకు జోడీగా ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ నటించనుందని ఫిలింనగర్ న్యూస్. రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథ అందిస్తుండగా..కీరవాణి మ్యూజిక్ సమకూరు స్తున్నారు. మొత్తానికి 225 ఏళ్ల క్రితం నాటి స్టోరీని తెరకెక్కించే ప్రయత్నం జరుగుతుండటంతో ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాతో మరోసారి వరల్డ్ వైడ్‌గా టాలీవుడ్ పేరు మారుమోగనుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 18వ శతాబ్దం క్రితం నాటి పరిస్థితులు ఎలా ఉండేవో ఈ సినిమా ద్వారా కళ్లకు కట్టనున్నట్లు చూపించే ప్రయత్నం చేస్తున్న రాజమౌళి విజయవంతం అవ్వాలని అంతా కోరుకుంటున్నారు.



### గులాబీ టచ్ గురించి చెప్తోన్న జ్యోతి పూర్వజ్...

### అందంగా నవ్వేస్తూ కవ్విస్తూ...

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 20: గుప్పెడంత మనసు సీరియల్?తో మంచి పేరును దక్కించుకుంది జ్యోతి పూర్వజ్. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేస్తూ.. పువ్వు సున్నితం గురించి క్యాప్షన్ ఇచ్చింది.

### బ్లాక్ డ్రెస్ లో బుట్టబొమ్మ..

## స్టైలిష్ లుక్‌తో మెస్మరైజ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 20:అందాల తార పూజా హెగ్డే బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. ట్రెండీ గెటప్ లో కుర్రకారుకు కిక్కెక్కించింది. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.